నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 03 సెప్టెంబర్ 2024 | పేజీలు 8


## ప్రజల అర్జీలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సూక్ష్మస్థాయిలో పరిశీలించి పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ అధి కారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలె క్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కారా వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీ లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారా వేదికకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసు కోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారా వేదికలో అర్జీలు రీ ఒపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చిన అర్జీలను సరైన కారణం లేకుండా తిరస్కరించవద్దని ఆయన చెప్పారు.

-మిగతా 2లో

## రోడ్లపై పశుసంచారాన్ని
# కట్టడి చేయండి

**కమిషనర్ సూర్యతేజ**

2లో



## కృష్ణపట్నం రోడ్డు మార్గానికి మోక్షం



- టీడీపీ నేత రాగాల ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న కృష్ణపట్నం గ్రామస్తులు


లోపల పేజీలో


## తెలుగు గంగకు లీకేజీ
# బెడద !

- నిర్మాణ లోపమే.. దుస్థితికి కారణం !
- గ్రౌటింగ్ పనులకు రూ.20 లక్షలు ఖర్చు
- మేకులతో చేసిన ప్రయోగాలు చిత్తు
- వృధాగా అమూల్య జలాలు

**నాటి నిర్మాణ లోపం.. లీకేజీ రూపేనా నేటికీ తెలుగు గంగ కెనాల్‌ను పట్టి పీడిస్తోంది. దూరం నుంచి చూస్తే.. మినీ చైనా కుడ్యంలా కనిపిస్తుంది. తీరా దగ్గరికి వెళితే, నిలువెత్తు జల్లెడ తరహా చిల్లులే దర్శనమిస్తాయి. లీకేజీని నిలువరించేందుకు అధికారులు వింత ప్రయోగాలు చేసి భంగపడ్డారు. రూ.లక్షలు వెచ్చించి చేపట్టిన పనులు పూర్తిస్థాయిలో ఆశించిన ఫలితాలను ఇవ్వక డొల్లతనాన్ని వెక్కిరించేలా చేసిన వైనం.**







**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :**

సోమశిల ప్రాజెక్టు నుంచి కండలేరు రిజర్వాయర్‌కు నీటి సరఫరా చేసే ఎస్‌కేఎఫ్‌ఎఫ్‌కే కెనాల్ సిపేజీ, లీకేజీ సమస్యను ఎదుర్కొంటోంది. తెలుగు గంగ పథకంలో భాగంగా వరద నీటిని చెన్నై నగర దాహార్తిని తీర్చేందుకు కెనాల్ నిర్మితమైంది. సోమశిల దక్షిణ ప్రాంతం నుంచి కండలేరు రిజర్వాయర్‌కు లింకు కెనాల్ ద్వారా కృష్ణా జలాలను తరలించి, అటు నుంచి తమిళనాడు రాష్ట్రం లోని పూండి రిజర్వాయర్‌కు వాటి ని మళ్లించే పథకం. 1985లో సోమశిల ప్రాజెక్టు నిర్మాణం పూర్త య్యాక ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ఉమ్మడి ఒప్పం దంలో భాగంగా చెన్నైకు 15 టీఎంసీలను తెలుగంగ పథ క ఏర్పాటు ద్వారా మంచి నీటికై తరలించాల్సిన ఆవశ్య కత ఏర్పడింది. నేపథ్యంలో 1987లో ఎస్‌కేఎఫ్‌ఎఫ్ (సోమశిల కండలేరు ఫ్లడ్ ఫ్లో) కెనాల్ నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయి. 3.1 కిలోమీటర్ల మేర కొండ అంచును తొలుస్తూ బ్లాస్టింగ్ పనులు సాగాయి. రాత్రి పగలు అని తేడా లేకుండా యుద్ధ ప్రాతిపదికన క్లిష్టతరమైన పనులు చేపట్టి 1989లో నిర్మాణం పూర్త యింది. ఆ తరువాత 1996 అక్టో బర్ నెలలో జలాశయానికి భారీ గా వరదలు రావడం జరిగింది. ఆ సమయంలో సోమశిల జలాశ య నీటి నిల్వ కెపాసిటీ కేవలం 42 టీఎంసీలు మాత్రమే. ప్రాజెక్టు లోతట్టు నగల ముంపు గ్రామాల పరిహార చెల్లింపులు పూర్తికాని పరిస్థితితో అప్పటి ప్రభుత్వం ఆ మేరకే నీటిని నిలువ చేసింది. ఆపై వచ్చిన లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టు నుండి దిగువకు వివిధ ఛానల్ల

-మిగతా 2లో

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి



**కరెంట్ ఆఫీస్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించిన వైసీపీ శ్రేణులు**

**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సారథ్యంలో నెల్లూరు నగరంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్‌లోని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించే కార్యక్రమాన్ని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అతిథిగా హాజరై దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రూరల్ వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిం చిన అనంతరం జోహార్ వైయస్ఆర్ అమరహే.. నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. దివంగత వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను శాశ్వతంగా నిలిపిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియా డారు. డాక్టర్ వైయస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో దేవుడయ్యాడని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి వ్యాఖ్యానించారు. మహానేత వర్ధంతి కార్యక్రమానికి రూరల్ వైసీపీ


-మిగతా 2లో

## టీడీపీలోకి చేరిన
# కొండ్లపూడి సర్పంచ్, ఎంపీటీసీలు



**కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి**

లోపల పేజీలో

# గంధ మహోత్సవానికి గట్టి బందోబస్తు ఏర్పాటు : ఆత్మకూరు డీఎస్పీ

**అనుమసముద్రంపేట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో వెలిసిన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గాలో జరిగే 251వ గంధ మహోత్సవానికి సంబంధించి అన్ని కార్యక్రమాలకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేయనున్నట్లు ఆత్మకూరు డీఎస్పీ కే.వేణుగోపాల్ తెలిపారు. సోమవారం ఏఎస్‌పేట దర్గాను ఆయన సందర్శించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ మేరకు డీఎస్పీకి దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ ప్రత్యేక దర్శనం చేయించి



గంధ మహోత్సవానికి కావాల్సిన బందోబస్తు, అక్కడి పరిస్థితులను తెలిపారు. గంధమోత్సవంలో భాగమైన సందల్ మాలీ, దొరసానమ్మ గంధం, ఝులాల ఉత్సవం, పెద్ద గంధానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నామని డీఎస్పీ తెలిపారు. అలాగే గతంలో జరిగిన గంధమహోత్సవంలో ఏర్పాటు చేసిన బందోబస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాత రికార్డులను పరిశీలించి ఆ మేరకు అవసరాన్ని బట్టి పోలీస్ సిబ్బందిని బందోబస్తు నిమిత్తం నియమిస్తామని తెలిపారు. అనంతరం ఆయన గ్రామంలో పార్కింగ్, ఇతర ట్రాఫిక్ ప్రాంతాలను పరిశీలించారు. డీఎస్పీతోపాటు సంగం సీఐ వేమారెడ్డి, ఏఎస్ పేట ఎస్ఐ సైదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లపై పశుసంచారాన్ని కట్టడి చేయండి





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వాహన ప్రమాదాలకు కారణమవుతున్న సంచార పశువులను రోడ్లపై రానివ్వకుండా కట్టడి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పిఆర్‌జిఎస్) నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగులో ఉన్న ఫిర్యాదుల స్థితిగతులపై విభాగాల వారీగా అధికారులతో సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. కమాండ్ కంట్రోల్ విభాగం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలను పరిష్కారించాలని కమిషనర్ సూచించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ 19, టౌన్ ప్లానింగ్ 17, పబ్లిక్ హెల్త్ 3, రెవెన్యూ 2, పెన్షన్ 2, వెటర్నరీ 7, హౌసింగ్ 5.. మొత్తం 55 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఇంజనీరింగ్ ఎస్‌ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవికుమారీ, మేనేజర్ ఇనాయతుల్లా, పలు విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌కు ఘన నివాళి

*(మొదటి పేజీ తరువాయి)*


ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు పెద్ద ఎత్తున తరలివచ్చిన రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి తెలిపారు. అనంతరం జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించే కార్యక్రమంలో, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మోయల్ల గౌరీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బట్టలు పంపిణీ, రక్తదాన శిబిరం సేవా, సర్వమత ప్రార్ధనలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.





ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, పాశం శ్రీనివాస్, లంక రాంశివారెడ్డి, బట్టేపాటి నరేంద్ర రెడ్డి, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, మోయుల్ల సురేష్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, సన్నపురెడ్డి వెంకట సుబ్బారెడ్డి, ఏసునాయుడు, చెన్నారెడ్డి నవీన్‌కుమార్ రెడ్డి, ఉడతా మురళి యాదవ్, కొండా సాయిరెడ్డి, షేక్ బాబు, అయిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, చల్లా మస్తాన్ రెడ్డి, శ్రీధర్ నాయుడు, షేక్ నవాబ్ జాన్, సిహెచ్ సూరిబాబు, వరాల లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, స్వర్ణ ప్రసాద్, పాశం తిరుపతి, చంద్రమౌళి, తాడిపత్రి వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి, షేక్ జాకీర్, అక్కి చంద్రారెడ్డి, దాసరి రాజేష్, షేక్ ఖలీల్, షేక్ హంషీద్ అలీ, ఎం.బాబు, షేక్ కరీం, షేక్ అలీం, రామయ్య, షేక్ రసూల్, ప్రదీప్ కుమార్ రెడ్డి, షేక్ అల్లా బక్షు, పాశం వెంకటేశ్వర్లు, అశోక్ దాస్, అమర్నాథ్, ఖాదర్ మస్తాన్, పఠాన్ అస్లాంఖాన్, మదన్, సాజిద్, మహిళ నాయకులు షేక్ బషీరా, ఎన్ శారద, గుడికుమారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రమైన వరికుంటపాడు బస్టాండ్ సెంటర్లో జనసేన పార్టీ మండల కన్వీనర్ రసూల్ ఆధ్వర్యంలో ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరిట వరికుంటపాడు వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రసూల్ పఠాన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి పవన్ కళ్యాణ్ ఆ దిశగానే సేవలందిస్తున్నారు. సినిమాల ద్వారా వచ్చిన తన రిమ్యూనరేషన్‌ను కూడా కౌలు రైతులకు అందజేసిన గొప్ప మనసున్న మారాజు అని కొనియాడారు. రాజకీయాల్లో నిరంతరం వారాహి ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి కష్ట సుఖాల్లో 'నేనున్నా' అనే ధైర్యం కలిగించిన మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో గడపాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నామని ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు పొద మాధవరావు, షేక్ పేరయ్య, మేడిద వెంకట్, సంచిబోయిన మాధవ్, ఆంధ్ర నితీష్, నిఖిల్, సంచిబోయిన మాల్యాద్రి, సాయి, రానా, వేణు, మనోహర్, హరీష్, శ్రీకాంత్ స్ఫూర్తినేని కొండేపోగు అనిల్ కుమార్ నేలటూరి మాధవ కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగు గంగకు లీకేజీ బెడద !

*(మొదటి పేజీ తరువాయి)*

ద్వారా విడుదల చేయక తప్పలేని పరిస్థితి. భాగంగా ప్రాజెక్టు నుండి ఎస్‌కేఎఫ్ఎఫ్ కెనాల్ ద్వారా వరద నీటిని 7 వేల నుంచి 10 వేల క్యూసెక్కులు విడుదల చేశారు. అప్పుడే ఈ కెనాల్ నిర్మాణ డొల్లతనం తొలిసారిగా బయటపడింది. వాల్ జాయింట్ ప్రాంతం నుంచి నీటి లీకేజీ వెలుగు చూసింది. కాలువ అడుగు భాగాన వేసిన బెడ్ కాంక్రీట్ థిక్నెస్ లోపం, అలాగే గోడ నిర్మాణం కొండ రాళ్లతోనే చేపట్టడం, మధ్య ఉన్న ఖాళీలను సిమెంట్‌తో సక్రమంగా నింపకపోవడం.. తద్వారా దాదాపు రెండు దశాబ్దాలపైగా ఈ దుస్థితికి ప్రధాన కారణమని పదవీ విరమణ చేసిన సీనియర్ ఇంజనీరింగ్ అధికారుల అభిప్రాయం. యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలన్న తపనలో కాలవ నిర్మాణం పటిష్టంగా చేపట్టలేదన్న వాదనలు నేటికీ వినవస్తున్నాయి. ఈ తరహా పనుల నేపథ్యంలో కాలువ గోడల నుంచి వచ్చే లీకేజీ కన్నా బెడ్ దిగువ భాగం నుంచి వచ్చే నీరే ఎక్కువ. ఈ సర్వత్రా అభిప్రాయాన్ని బలం చేకూర్చేలా ఇటీవల పరమానందయ్య ఆశ్రమం వద్ద లీకేజీ నీటితో ప్రధాన రహదారిపై ఉన్న వంతెన అడుగు భాగాన కోతకు గురైన పరిస్థితిని గమనిస్తే అర్థమవుతుంది.

### వింత ప్రయోగాలు.. ఆపై పక్కా పనులు :

2008లో కండలేరకు నీటిని సరఫరా చేపట్టగా మూడు కిలోమీటర్ల మేర అడుగడుగునా 'గోడకు ఒళ్లంతా తూట్లు పడ్డాయా' అనే చందంగా నీటి లీకేజీ దర్శనమిచ్చింది. నేపథ్యంలో అధికారులు తాత్కాలిక లీకేజీ నియంత్రణలో భాగంగా వింత ప్రయోగానికి తెరలేపారు. కర్రతుమ్మచెట్ల కర్రల ముక్కలతో లీకేజీ ధారాళంగా వస్తున్న గోడల ప్రాంతంలో మేకుల్లా కొట్టి వృథాను అరికట్టామని భ్రమపడ్డారు. అయితే ఈ విచిత్ర, విడ్డూర చేష్టలు లీకేజీ పరిస్థితిని మరింత ఎక్కువ చేయడం



సదరు అధికారులను కంగుతినేలా చేసింది. పరిస్థితిని ఇంజనీరింగ్ నిపుణులకు నివేదించి లీకేజీ నీటి నిలుపుదలకు ఈసారి పక్కా పనులకే శ్రీకారం చుట్టారు. భాగంగా 2014-15లో సీపేజీ, లీకేజీని అరికట్టేందుకు సుమారు రూ.20 లక్షల ప్రతిపాదన వ్యయంతో గ్రౌటింగ్ పనులకు ఉపక్రమించారు. నీటి లీకేజీ ఉధృతంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి పనులు చేపట్టారు. ఈ తరహా పనులు గోడల్లోని సన్నని పగుళ్లను సిమెంటు పాలతో (గ్రౌటింగ్ పనులు) సమగ్రంగా నియంత్రించగలగే వినూత్నమైన ప్రక్రియ. అయితే గోడ నిర్మాణంలో రాళ్ల నడుమ భారీ స్థాయిలో ఖాళీ ఉంటున్న పరిస్థితితో ఆ పనులు కూడా పూర్తిస్థాయిలో లీకేజీని అరికట్ట లేకపోయింది. ఆదిలోనే కాలువ గోడ నిర్మాణ పనులు సమర్థవంతంగా జరిగి ఉంటే.. ప్రస్తుతం ఈ దుస్థితికి కారణం కాకుండా ఉండేది. నేటికీ వందల సంఖ్యలో నీటి లీకేజీ దారలు ఎస్‌కెఎఫ్ఎఫ్ కెనాల్ గోడపై కనిపిస్తున్నాయి. కెనాల్ పూర్తి సామర్థ్యం 11 వేల క్యూసెక్కులు కాగా, 4 వేల క్యూసెక్కుల నీటి పంపిణీ దాటాక ఈ పరిస్థితి తారసపడుతోంది. సన్నని దారలుగా కనిపిస్తున్న నీటి లీకేజీ చిన్న విషయమే కదా.. అనుకుంటే పొరపాటే ! మొత్తం నీటి లీకేజీని గమనిస్తే కొన్ని క్యూసెక్కుల మేర నీరు వృధా అవుతోందనడంలో సందేహం లేదు. ఇకనైనా అధికారులు అమూల్య జలాల నీటి లీకేజీ నియంత్రణపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజల అర్జీలను వెంటనే పరిష్కరించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రజా సమస్యల పరిష్కర వేదికలో 292 అర్జీలు వచ్చాయన్నారు. ఆర్జీదారులు అర్జీలు రాసుకోలేని వారి కోసం కలెక్టరేట్ వద్ద ఉచితంగా అర్జీలు రాసే కేంద్రం ఏర్పాటు చేశామన్నారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో డీఆర్వో లవన్న, జెడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డీపీఓ సుస్మిత, డీఈఓ రామారావు, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య, డ్వామా పీడీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ఏక్ పెడ్ మా కే నామ్ మెగా ప్లాంటేషన్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వీఎస్‌యూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య ఎస్ విజయ భాస్కర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. గ్లోబల్ వార్మింగ్ వలన జీవరాసుల మనుగడకి ముప్పు వాటిల్లుతోందని కనుక అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. మొక్కలే మానవ మనుగడకు ఆధారమని ప్రతిఒక్కరు గుర్తుంచుకోవాలని కోరారు. సృష్టిలో అమ్మ ప్రేమ ఎంత విలువ అయినదో.. అలాంటి అమ్మ పేరు మీద ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించాలని అన్న ప్రధాని పిలుపును ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిధిగా ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ జి.అరుణ కుమార్ మాట్లాడుతూ.. 1500 మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనే బృహత్తర కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా వుందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలలో తాము భాగస్వాములు అవుటానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా కే.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్ విజయ, ఎన్‌బీఐ వీఎస్‌యూ బ్రాంచ్ మేనేజర్ వి.కవిత, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఉదయ్ శంకర్, ఎన్ఎస్ఎస్ అధికారి డా.కే.విద్యా ప్రభాకర్, డిప్యూటీ రిజిస్ట్రార్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న క్రాకలోడిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను జలదంకి మండలంలోని చిన్న క్రాక గ్రామంలో రామ్మూర్తి, రమేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన ఉదయగిరి ఇన్‌చార్జ్ కాశీ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదలు, బడుగు బలహీనవర్గాలకు అండగా నిలబడి పవన్ కళ్యాణ్ ఆ దిశగానే సేవలందిస్తున్నారు. సినిమాల ద్వారా వచ్చిన తన రిమ్యూనరేషన్‌ను కూడా కౌలు రైతులకు అందజేసిన గొప్ప మనసున్న మారాజుని కొనియాడారు. రాజకీయాల్లో నిరంతరం వారాహి ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చి కష్ట సుఖాల్లో నేనున్న అనే ధైర్యం కలిగించిన మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, గడపాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నామని అన్నారు. నియోజకవర్గంలోని జనసైనికులకు ఈ ఆపద సమస్య వచ్చిన నేను ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మొక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వహీద్, మోహిద్, జానీ భాయ్, చక్రాల సురేష్, శెట్టిపల్లి మధు, కొల్లు అన్వేష్, పెనుమాల వినయ్, సురేష్, మహేష్, జనసేన నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పేరుతో వినాయక చవితి..

# చందాలు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదు : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 7వ తేదీన జరుగునున్న వినాయక చవితి ఉత్సవాల్లో కావలి నియోజకవర్గంలో ఎవరైనా సరే కావలి శాసనసభ్యులు పేరు చెప్పి చందాలు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇలాంటి విషయాలు నా దృష్టికి తీసుకురావాలని, అనుకున్న కోరికలు తీర్చేవాడు వినాయకుడని కావలి ప్రజల ఇబ్బందులు తొలగించేది వినాయకుడే అని ఎమ్మెల్యే కావ్య తెలిపారు. వినాయక చవితిని కావలి ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా తీసుకొని జరిగించాలని భక్తులకు తెలిపారు. వినాయక చవితి ఎమ్మెల్యే చేయమన్నారని అంటూ ఎవరైనా మీ ముందుకు చందాలకు వస్తే నాకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. కావలి ప్రశాంతంగా ఉండాలని విఘ్నాలు లేకుండాఉండాలని ఏ ఒక్కరూ కూడా చందాదారులను నేను ప్రోత్సహించని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల కష్టాలు తీర్చడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని వారు తెలిపారు. నా పేరు చెప్పి చందాలు దండే వారు ఎంతటి వారైనా సరే వారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు.



## ఘనంగా డా. వైయస్సార్ వర్ధంతి

**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన రాపూరులో రాపూరు వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు పాపకన్ను దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయం పక్కన గల డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైయస్సార్ ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయాంబర్స్‌మెంట్, 108 వంటి సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ నారాయణ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్పీ, ఎస్ఐలను సన్మానించిన గార్లపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల డీఎస్పీ, ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించిన కె.వేణుగోపాల్, ఎస్‌కె జిలానీలను సోమవారం కరటంపాడు మాజీ సర్పంచ్, తెలుగుదేశం నేత, మాజీ ఉప మండలాధ్యక్షుడు గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్ నాయుడు శాలువాలు, పుష్ప గుచ్చాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. విధుల నిర్వహణలో తాను సహకరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దావా పెంచలరావు, రిటైర్ విఆర్‌వో శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదును మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలో ప్రారంభించిన వెంటనే నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత కార్యక్రమాన్ని ప్రారంభించినారు ఇక్కడ కూడా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో 23 వార్డులలో ఎక్కువ సభ్యత్వాన్ని చేర్పించి రాబోవు మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని కూడా బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కమిటీ నిర్ణయించింది.

### వాల్టా చట్టాన్ని అతిక్రమించారు..

# డీ బోర్లపై చర్యలేవి

- జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశాం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వాల్టా చట్టాన్ని అతిక్రమించారు.. దీన్ని ఆసరాగా తీసుకొని డీ బోర్లు ఏర్పాటు చేసి భూగర్భ జలాలు విక్రయాలు చేస్తున్నారని అసలు అనుమతులు ఎవరు ఇచ్చారో స్పష్టం చేయాలంటూ ముత్తుకూరుకు చెందిన సామాజిక కార్యకర్త పి.పవన్‌కుమార్ జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు సోమవారం వినతిపత్రం వచ్చినట్లు పేర్కొన్నారు. అనుమతులు తక్కువ బోర్లు ఎక్కువగా ఉన్నాయని దీనిపై వెంటనే ప్రభుత్వ స్పందించి చర్యలు చేపట్టాలని కోరినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా బూడిద బల్గర్లు వాహనాల వల్ల కాలుష్యం ఎక్కువగా ఉంటుందని తాద్వారా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## డీఎస్పీని సన్మానించిన టీడీపీ మహిళలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నూతనంగా ఆత్మకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్‌ను సోమవారం రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాలు, పుష్ప గుచ్చాలతో సన్మానించారు. డీఎస్పీని కలిసిన వారిలో 9వ వార్డు కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, టిడిపి మహిళా నాయకులు వేళ్ల సుమతి, సునీత తదితరులు ఉన్నారు.

# వైయస్సార్ అడుగుజాడల్లోనే వైయస్ జగన్




**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ మరణించి పదిహేను సంవత్సరాలైనా ఆయన జ్ఞాపకాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన వరికుంటపాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం వద్ద సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు మాట్లాడుతూ.. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చరిత్రకారుడు, రైతు పక్షపాతి, వ్యవసాయం దండుగ కారాదు, పండుగ కావాలని ఆశించి రైతులకు ఉచిత విద్యుత్, వ్యవసాయ రుణాల మాఫీ, విద్యుత్ బకాయిల మాఫీ, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ తదితర సంక్షేమ పథకాలు కార్యక్రమాలు రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయంలో ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. వైయస్సార్ మరణించి 15 సంవత్సరాలు అయినా జ్ఞాపకాలు ప్రజల్లో తిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. ఆయన ఆలోచనలనే సిద్ధాంతాలుగా చేసుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి ప్రజల్లో మమేకమైన నాయకుడు ఎలా ఉండాలో ఆయన ద్వారా మేము నేర్చుకున్నామని తెలిపారు. చరిత్రలోనే ఎన్నడలేని విధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు సచివాలయాల ద్వారా అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘన చరిత్ర వైసీపీ పార్టీ ఇదేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేసిన పథకాలను కేంద్ర ప్రభుత్వం సైతం ఆదర్శంగా తీసుకుందని ఇతర రాష్ట్రాల్లో కూడా అనుసరించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, తిమ్మారెడ్డిపల్లి ఉప సర్పంచ్ రసూల్, నాయకులు, రాయవరపు మధుసూదన్ రావు, చెన్నా రాయుడు, చెన్నకేశవులు, దాసరి ఓబయ్య, నేలటూరి నాగరాజు, వెంగళరావు, ఐజాక్, ప్రసాద్, రామయ్య, మాలకొండ దాస్, బంగారు బాబు, నవీన్, భాస్కర్, జయపాల్, తాతపూడి మోహన్ రావు, నాగయ్య ఆవుల రమణయ్య, మాలకొండయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మదేవంలో వైయస్సార్‌కి ఘన నివాళి : వైసీపీ నాయకులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవం గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సుధాకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిపారు. జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ (అగ్ని), మాజీ సర్పంచి కే సుబ్రహ్మణ్యం, మైనార్టీ నాయకులు బషీర్ సాహెబ్, ఎంపిటిసి సభ్యురాలు హైమావతి, వాటి కార్యకర్తలు గ్రామస్తులు హాజరు కావడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి ఆయన పరిపాలన గురించి గుర్తు చేసుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడారు. డాక్టర్ వైయస్సార్ పరిపాలన ఒక చరిత్ర లాంటిది అన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంస్కరణలు, బడుగు బలహీన వర్గాలకు చేయూత అందివ్వడం లాంటి పరిపాలన అందించారని వైకాపా నాయకులు పేర్కొన్నారు. ఆయన మరణం చాలా బాధాకరమని ఒక మంచి మహా నాయకుడును రాష్ట్రం కోల్పోయింది అన్నారు. డాక్టర్ వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ఏఎస్ పేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏఎస్ పేట జనసేన పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్‌బాషా ఆధ్వర్యంలో ఏఎస్ పేటలోని బస్టాండ్ సెంటర్‌లో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు తొలుత ఏఎస్ పేట దర్గాలో డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గల్ఫ్ వస్త్రాలను కప్పి పూల దుప్పట్లు వేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మండల టీడీపీ నాయకులు పులిమి సుధాకర్ రెడ్డి, ఏఎస్ పేట సర్పంచ్ భర్త షేక్ జిలానిబాషా, ఎంపీటీసీ సభ్యులు భర్త అఫ్జల్, మాజీ ఎంపీటీసీ ఖాదర్ బాషా, సీనియర్ నాయకులు ఎస్.దాని బిజెపి నాయకులు మహేష్ రెడ్డి మస్తాన్ నాయకులు కార్యకర్తలు ఫిరోజ్, అబీద్, ఖాజానవాజ్, రియాజ్ భాయ్, హరికృష్ణ, భాను చంద్ర, నాయబ్, చంద్రారెడ్డి, సురేష్, ప్రవీణ్, మస్తాన్, మండలంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తెలుగు గంగ ఎస్ఎస్ కెనాల్‌లో భూములు కోల్పోయిన పొలుగోడు రైతులకు పరిహారం ఇవ్వాలని తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ ఓబులేసుకు బిజెపి నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. కండలేరు జలాశయం నుండి నీటిని తీసుకువెళ్లే ప్రధాన కాలువ సోమశిల స్వర్ణముఖి కాలువలో దక్కిలి మండలంలోని పొలుగోడులో చిన్న సన్నకారు రైతులు 60 మంది భూసేకరణలో భూములు కోల్పోయారు. గత 30 సంవత్సరాలుగా నష్టపరిహారం వీరు తీసుకొన లేదు. ప్రస్తుత భూ విలువ ప్రకారం భూములు కోల్పోయిన ఈ రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## గిరిజన యువతీ యువకుల అవగాహన సదస్సు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సింహపురి వైద్య సేవా సమితి సహకారంతో జయ భారత్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వెంకటాచలం మండలంలోని గోలగమూడి వెంకయ్య స్వామి వారి కళ్యాణ మండపంలో జరిగిన గిరిజన యువతీ యువకుల అవగాహన సదస్సులో పాల్గొన్న గిరిజన యువతులతో పొట్లూరి శ్రీనివాసులు పొట్లూరి విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## కార్యాలయాన్ని ప్రారంభించిన నిర్వాహకులు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహ పూరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్యాలయాన్ని నిర్వాహకులు పి.సురేందర్‌రెడ్డి, పిట్టి సత్య నాగేశ్వరరావులు ప్రారంభించారు. ఈనెల ఏడో తేదీ నుంచి ప్రారంభమవుతున్న వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి మండప నిర్వాహకులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు విక్రమ సింహపురి గణేష్ నిమజ్జన సమితి ఆధ్వర్యంలో తిప్పరాజు వారి సత్రంలో ఒక కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మండప నిర్వహకులు విద్యుత్తు పోలీసు ఊరేగింపు అనుమతులకు సంబంధించి ఏ ఇబ్బంది కలిగిన ఈ కార్యాలయం నందు తెలియజేస్తే ఉత్సవ సమితి నాయకులు మండప నిర్వాహకులకు అందుబాటులోకి వస్తారని తెలిపారు.

## రాపూరు ప్రభుత్వ వైద్యశాలలో మెగా రక్తదాన శిబిరం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రక్తదానం నిస్వార్థ కార్యమని, అది ప్రాణాలను కాపాడుతుందని, కరుణ, సేవా విలువలకు నిదర్శనమని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నర్మదాదేవి అన్నారు. గర్భిణులకు, ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తం ఎంతో అవసరమని, అటువంటి వారి కోసం రాపూరు ప్రభుత్వ వైద్యశాలల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండలంలోని పలువురు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం వారికి డాక్టర్ నర్మదాదేవి సర్టిఫికెట్ లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలు, యువకుల్లో బాధ్యత, సంఘీభావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రక్త దానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యులు నజ్మా,రేష్మ,స్టాఫ్ నర్సులు భాగ్యలక్ష్మి, అరుణ, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్.ఎం.పీ వైద్యులు డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో సోమవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై ముందుగా ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి అభిమానులకు నాయకులకు పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను సందర్శించి అభినందించారు. గత వైసిపి రాక్షస పాలన అంతమొందించడానికి పవన్ చేసిన పోరాటం వృధా కాలేదని తెలిపారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు ప్రజలకు అండగా ఉంటానని ముందుకు వచ్చి ప్రజల్లో ధైర్యాన్ని నింపిన వ్యక్తి పవనని తెలిపారు. ఓర్పు, క్రమశిక్షణ, అంకితభావం పవన్ కున్న లక్షణాలని అవే నేడు అత్యున్నత స్థాయికి వారిని తీసుకువెళ్లే అని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో జన సైనికులు నడవాలని ఆయన చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. వచ్చే పవన్ జన్మదిన నాటికి గ్రూపులు వేడి అందరు సమిష్టిగా ఉంటూ ఒకే నాయకత్వంలో జన్మదిన వేడుకలు నిర్వహించాలని వారు కోరారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. అభివృద్ధి ప్రదాత చంద్రబాబుతో కలిసి రాష్ట్రాన్ని దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్, రిషికేశ్, తిరుమలశెట్టి సుధీర్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు కిషోర్ జ్యోతి బాబురావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్, సూర్య ప్రకాష్, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు వైయస్సార్

### కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ప్రజల మనసుల్లో ఎప్పటికీ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడుగా నిలచిపోతాడని కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన విడవలూరులోని వైయస్సార్ విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచిన ఘనత కేవలం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన హయాంలో పేదలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశ్రీ, 108 వైద్య సేవలతోపాటు పేదలకు అవసరమైన ఫీజు రియంబర్స్మెంట్‌ని తీసుకొచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచాడని గుర్తు చేశారు. అంతేకాకుండా రైతుల పక్షపాతగా నిలబడి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని అన్నారు అలాంటి వ్యక్తి అడుగుజాడల్లోనే ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా నడుస్తున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అచ్యుత్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మురళి రెడ్డి, సురేంద్ర రెడ్డి, మల్లికార్జునరావు, చెంచురత్నం, రాదయ్య, కృష్ణారెడ్డి, శశి కుమార్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, వివేకానంద రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాల నందు సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన గ్రామ నాయకులు వంగిపూడి చెంచుక్రిష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్వేపల్లి ఇన్చార్జ్ బొబ్బిలి సురేష్ నాయడు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా గ్రామ గ్రామాన వాడవాడలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా పాఠశాలల్లో ఎక్కువ మొక్కలు నాటడం జరుగుతుందని దీని ద్వారా పిల్లలలో విద్యార్థి దశ నుంచి పర్యావరణ పరిరక్షణపై పూర్తి అవగాహన కలుగుతుందని తెలియజేశారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల అధ్యక్షులు టోనీ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలంతా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలను నాటాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా వన మహోత్సవ ప్రతిజ్ఞను పిల్లల చేత కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు చేత చెప్పించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని వివరించారు. తెలుగుదేశం నాయకులు సౌత్ ఆములూరు మాజీ సర్పంచ్ గుడ్లూరు గోపాలయ్య నాయుడు మాట్లాడుతూ.. హరితాంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మన రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్ర – గ్రీన్ ఆంధ్రగా చేయాలని అందరికీ కోరారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ షాన్ వాజ్, గ్రామ పెద్దలు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేక్ కట్ చేసి పిల్లలందరికీ కేకులు పంచి పెట్టారు. అనంతరం పాఠశాల ఆవరణలో చావా రమేష్ నాయుడు, గుడ్లూరు వెంకయ్య నాయుడు, మద్దెన రవీంద్ర నాయుడు, జనసేన పార్టీ గ్రామ నాయకులు వంగిపూడి చెంచుకృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. తదుపరి కార్యక్రమానికి విచ్చేసిన గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆర్.సువార్త, వైస్ చైర్మన్ వి.గిరిజకుమారి, పవన్ కళ్యాణ్ అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో వైస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మర్రిపాడు ఎంపీపీ గంగవరపు లక్ష్మి శ్రీనువాసులు నాయుడు, మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి ప్రసంగించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సంగతి ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటున్నారన్నారు. ప్రస్తుతం పథకాలు ఎంత మాత్రం అమలు అవుతున్నాయో ప్రజలే ఆలోచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ మండల యువత అధ్యక్షులు చంద్ర. నారాయణస్వామి, వైయస్సార్ రైతుసంఘం జాయింట్ సెక్రటరీ గంగినేని రవీంద్ర బాబు, కొండారెడ్డి, ఓబుల్ రెడ్డి, బొర్రా విష్ణువర్ధన్ రెడ్డి, రవి, చిరంజీవి, సురేష్, కత్తి.పద్మారావు, ఓబులేసు, నరసింహులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని బోదవాడ గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇరువురు కుటుంబాలను ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. మండలంలోని బూధవాడకు చెందిన శనివారపు శ్రీనివాసులరెడ్డి, రాజుపాళెం వెంకటేష్ లు ఇటివల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఆ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైయస్సార్సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి నాయకులు చెన్ను వెంకటేశ్వరరెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎస్.ఈశ్వర్ రెడ్డి, యస్కోక వెంకటయ్య, సన్నిబోయిన రామయ్య, కాకర్ల శ్రీనివాసులు, ఓంకారం శివ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐను, తహసిల్దార్‌లను కలిసిన వైసీపీ నేతలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన లతీపున్నీసాను జలదంకి మండల వైఎస్సార్సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు వైఎస్ఆర్సిపి నాయకులందరూ సహకరిస్తామని మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి ఎస్ఐకు వివరించారు. అనంతరం జలదంకి, తహసిల్దార్ హేమంత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలకతీతంగా రైతుల సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఇస్కా మదన్ మోహన్ రెడ్డి, సురే వెంకట శేషారెడ్డి, వాకా మాధవరెడ్డి, కోర్సిపాటి రామిరెడ్డి, దండ అనిల్ కుమార్ రెడ్డి, వాకా శ్రీనివాస్ రెడ్డి పులిమి మాల్యాద్రి రెడ్డి, రామాల రమేష్ రెడ్డి, ఒంగోలు రాఘవేంద్ర, నేలపాటి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** దివంగత మహానేత ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, జలదంకి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకా మాధవరెడ్డి ఆధ్వర్యంలో జలదంకి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఉన్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి ఇస్కమదన్మోహన్‌రెడ్డి, ఎస్వీ శేషారెడ్డి, దేవర పల్లి మధుసూదన్ రెడ్డి, కోర్సిపాటి రాము, కొత్త పాలెం సర్పంచ్ మస్తాన్ రెడ్డి, కోటా బ్రహ్మ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఒంగోలు రాఘ వేంద్ర, మండల సోషల్ మీడియా కన్వీనర్ నేల పాటి మహేంద్ర, పులిమీ మల్యాద్రి రెడ్డి, వాకా శ్రీనివాసులు రెడ్డి, దండా అనిల్ కుమార్ రెడ్డి, రామాల రమేష్‌రెడ్డి, అన్నవరం సర్పంచ్ గుమ్మిడి రమేష్, షేక్ అబ్దుల్, విబిత్, కుట్టు బోయిన శేఖర్, మనోహర్, రామయ్య, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నోషనల్ ఖాతాలను సరి చేయాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రైతుల పొలాలకు సంబంధించి నోషనల్ ఖాతాలను సరి చేసి వారికి బ్యాంకులు రుణాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో పలు వురు రైతులు సోమవారం తహసీల్దారు ఎం.సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ నోషనల్ ఖాతా నెంబర్లు సరిగా లేకపోవడంతో వన్ బి, అడంగల్ రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా ప్రభుత్వాలు ఇంతవరకు పంట పెట్టుబడి సాయం అందించకపోవడం దారుణమన్నారు. అర్హులైన కౌలు రైతులకు యజమానులను ఒప్పించి కౌలుకార్డులు మంజూరు చేయాలని, వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలను మార్చాలని డిమాండ్ చేశారు. ఒకవారం ఉదయం 6, మరోవారం ఉదయం 7 గంటలకు విద్యుత్ సరఫరా ఇచ్చి రైతుల కష్టాలను తీర్చాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేసి రైతులను కాపాడాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మారడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ కాకు విజయమ్మ, సీపీఎం నాయకులు పరుద్దీన్ బాషా, కోడె రమణయ్య, పందిళ్ల వెంకటేశ్వర్లు, బాదరా బాషా తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన కొండ్లపూడి సర్పంచ్, ఎంపీటీసీలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొండ్లపూడి గ్రామ సర్పంచ్ ఏకొల్లు సుజాతమ్మ, కొండ్లపూడి, దేవరపాలెం ఎంపిటిసి గోళ్ళ విజయభాస్కర్ తదితరులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో వారికి టిడిపి కండువాలు వేసి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో నూతనంగా చేరుతున్న వారి గౌరవం తగ్గకుండా వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అలాగే తాను కష్ట కాలంలో అండగా ఉండి తన వెంట నడిచి ఎన్నికల్లో పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటానని ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలు, శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన పట్ల ప్రధానంగా దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టేపాలెం టీడీపీ నేత ఇందుపురు అచ్యుత శంకర్ రెడ్డి, దేవరపాలెం ఉపసర్పంచి శ్రీ వేదగిరి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, కొండ్లపూడి నేతలు విజయ్, చినబ్బాయి, సుధాకర్, నరసయ్య, జనార్ధన్, శీనయ్య, సుబ్రహ్మణ్యం, వేణు, వంశి, వెంకటేష్ రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్సార్ 15వ వర్ధంతి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో సోమవారం దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ బస్ స్థాండ్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి ప్రజల మదిలో చిరస్ స్మరనీయుడుగా నిలిచారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, కౌన్సిలర్లు మహా బూబ్ బాషా, కామాక్షయ్య నాయుడు, వైసీపీ నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, నాగులపాటి ప్రతాప్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను జనసైనికులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రంగనాయకుల స్వామి ఆలయం నుంచి మెయిన్ బజార్ గుండా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. జనసైనికులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పలువురు యువత రక్తాన్ని దానం చేశారు. అలాగే మండలంలోని గండిపాళెం గ్రామ బస్టాండ్ సెంటర్లో జనసేన పార్టీ నాయకులు షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు బయ్యన్న, రవీంద్రబాబు, సురేంద్ర రెడ్డి, కిరణ్ కుమార్, ఉమాసాయిరాం, గూడూరు వెంకటేశ్వరరావు, హరినాథ్, కృష్ణయాదవ్, మాబాషా, లక్ష్మయ్య, బాబు, వెంకటేశ్వర్లు, అభిమానులు తదితరలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక మూడవ డివిజన్ జనసేన ఇన్‌చార్జ్ బత్తల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేనాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా స్థానిక సాయిబాబా గుడి నందు ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతునికి పూజ చేశామని అలాగే రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యం పవన్ కళ్యాణ్‌కు కలగాలని కోరుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రమణయ్య, లెక్కల వెంకట్ రెడ్డి, పొత్తూరు శైలజ, కోమారి విజయమ్మ, నారాయణరెడ్డి శంకరయ్య నాగేంద్ర, లీల, రామ తులసి, జన సైనికులు వీర మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## డీసీపల్లిలో డిప్యూటీ సీఎం జయంతి వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం డీసీ పల్లి గ్రామపంచాయతీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపల్లి గ్రామ సెంటర్ నందు భారీ బాణసంచా కేక్ కటింగ్ అట్టహాసంగా నిర్వహించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహించినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధి కొరకై ప్రత్యేక చొరవ చూపి అందరి మన్ననలు పొందుతున్న పవన్ కళ్యాణ్‌కు రాష్ట్రంలోని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపల్లి జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు డీసిపల్లి యువత పాల్గొన్నారు.

# కృష్ణపట్నం కాలువలో గుర్రపు డెక్క తొలగించండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ సీజన్ వస్తుంది.. మెట్ట, మగాణి పొలాల్లో వ్యవసాయ పనులు చేసుకోవాలి.. గుర్రపు డెక్క ఆకుతో నిండుకొని ఉన్న కృష్ణపట్నం పారుదల కాలవను బాగు చేయాలంటూ కృష్ణపట్నం రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. నెల్లూరు నుంచి సర్వేపల్లి కాలువ మీదుగా కృష్ణపట్నం కాలువ ఉంది. ప్రస్తుతం కృష్ణపట్నం చెరువుకు నీళ్లు రావాలంటే ఈ కాలువ ప్రధాన మార్గం. సోమశిల ప్రాజెక్టు జలాలు సర్వేపల్లి కాలువ నుండి కృష్ణపట్నం కాలువ ద్వారా కృష్ణపట్నం చెరువుకు చేరుకోవాలి. ప్రస్తుతానికి ఈ కాలువ గుర్రపు డెక్క ఆకుతో పూర్తిగా నిండుకుని ఉంది. సాగు నీరు ప్రవాహం లేకుండా పరిస్థితి కనబడుతుంది. కృష్ణపట్నం చెరువు కింద దాదాపు 250 ఎకరాలు సాగు ఉంది. వేరుశనగ పంటను రైతులు సాగు చేయాలి. వరికి సంబంధించి నార్లు పోసుకోవలసిన సమయం ఆసన్నమైంది. వర్షాకాలం కూడా దాదాపుగా ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో ఈ కాలువ గుర్రపు డెక్క ఆకుతో ఉండడం వల్ల రైతులు ఈ కాలవను బాగు చేయాలని నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆకు తొలగిస్తే తప్ప నేరుగా సాగు నీరు జలాలు చెరువుకు వచ్చే వచ్చే అవకాశం లేకుండా ఉంది. గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఆకును తొలగించే పనులు చేశారు. ఐదు సంవత్సరాలు పూర్తయింది. అధికారులు స్పందించి గుర్రపు డెక్క ఆకును తొలగించి రైతులకు ప్రయోజనం చేకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఘనంగా వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కావలి పట్టణం, రూరల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ 108, 104, ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్ జలయజ్ఞం ఇలా ఎన్నో పథకాలతో పేద బడుగు బలహీన వర్గాలకు వర్గాల ఎదుగుదలకు బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జంపాని రాఘవులు ఏఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ ఎంపీపీ ఆలూరి కొండమ్మ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తలారి శ్రీనివాసులపై చర్యలు తీసుకోవాలి

## తన భూమికి సాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్‌కు వినతి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం గంగవరం గ్రామం రామచంద్రపురం కాలనీలో తనకున్న భూమికి సాగునీరు రాకుండా గ్రామ తలారిగా ఉన్న తలారి శ్రీనివాసులు అడుగడుగునా ఆటంకం కలిగిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా విచారం జరిపి న్యాయం చేయాలని గంగవరం గ్రామానికి చెందిన తుమ్మతాటి చిన్నయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1969 సంవత్సరంలో తన కుటుంబ పోషణ కోసం ప్రభుత్వం 1.60 సెంట్ల భూమిని మంజూరు చేసిందన్నారు. ఈ భూమికి సాగునీటి వసతిగాను 1974లో అప్పటి కోవూరు తహసిల్దార్ 0.6సెంట్ల భూమిని మినహాయింపు చేశారన్నారు. తదనంతరం తన భూమికి సంబంధించి గతంలో ఇచ్చిన లీజుకు పట్టా బదులు సర్వేనెంబర్ 123/1లో ఏ. 1.60 సెంట్ల భూమికి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేసి అప్పటి రెవెన్యూ అధికారులు సర్వేయర్ ద్వారా హద్దులు మార్చి భూమిని చిన్న భిన్నంగా మార్పులు చేసి భూమి సాగుకు వీలు లేకుండా చేశారన్నారు. 1996లో తనకు 1.52 సెంట్లు భూమిని బీఫామ్ పట్టా పుస్తకం ఇచ్చారని దీనితో తాను 0.8 సెంట్లు భూమిని కోల్పోయానని పేర్కొన్నారు. గ్రామ తలారిగా విధులు నిర్వహిస్తున్న తలారి శ్రీనివాసులు చిన్న తండ్రి తలారి పోలయ్య సాగునీటి వసతి కిగాను కాలువకు మినహాయించిన 0.6 సెంట్ల భూమి తనదే నంటూ దౌర్జన్యంగా కాలువను పూడ్చి కాలువ భూమిని స్వాధీనం చేసుకున్నారని దీంతో తాము ఇబ్బందులు పడ్డామన్నారు. దీంతో స్థానిక రైతు బాబా స్థాని వెంకటకృష్ణారెడ్డి దగ్గర 0.6 1/2 కొనుగోలు చేసి నీటిపారుదల వసతిని కల్పించుకొని జీవనం సాగిస్తుంటే మళ్ళీ గ్రామ తలారిగా నియమితులైన తలారి శ్రీనివాసులు ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఈ భూమి కూడా తమదంటూ దౌర్జన్యం చేస్తున్నారని వారి తల్లి తలారి ఆదిశేషమ్మ పేరు మీద పట్టాదారు పాసుపుస్తకాలు కూడా మంజూరు చేయించుకున్నారన్నారు. రెవిన్యూ రికార్డులను తారుమారు చేశారని దీని వెనకాల పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. తన పొలాన్ని సాగు చేసుకోలేక మానసికంగా కుంగిపోతున్నానని తెలిపారు. దీనిపై గతంలో జాయింట్ కలెక్టర్ విచారణ జరిపితే స్థానిక రెవిన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపకుండా తప్పుడు నివేదిక అందించారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తన భూమికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి సాగునీటి వసతి కల్పించేలా తగిన న్యాయం చేయాలని కోరారు. తన భూమికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి సాగునీటి వసతి కల్పించేలా తగిన న్యాయం చేయాలని కోరారు.

# ఘనంగా వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** స్వర్గీయ వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలను పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ.. స్వర్గీయ వైయస్సార్ భౌతికంగా దూరమైనప్పటికీ తెలుగు రాష్టాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందించి పేదవారికి అండగా నిలిచారని, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలతో ప్రజలకు ఏంటో దగ్గరయ్యారని, వైయస్ హయాంలో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లికా. చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాస్ రెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగీత, నృత్య విద్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని శ్రీభారతీ సంగీతనృత్య విద్యాలయం విద్యార్థులు, రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో ఐసీడీఎంఏ ప్రోగ్రాం నిర్వహించారు. ఐసీడీఎంఏ అనగా ఇంటర్నేషనల్ కర్నాటిక్ మ్యూజిక్ అండ్ డాన్స్ అసోసియేషన్ (ఐసీడీఎంఏ) వాళ్లు నిర్వహించేటటువంటి కళాత్మకమైన కార్యక్రమంలో రావణ కృత శివతాండవ స్తోత్రం సబ్జెక్టుగా పిల్లలకు ఇవ్వడం జరిగింది. రావణ కృత శివతాండవం స్తోత్రాన్ని, పిల్లలు గురువు ఆనంద్ నేతృత్వంలో శిక్షణ పొంది ప్రదర్శించారు. రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు, వారి తల్లిదండ్రులు ఇంకా ఎంతోమంది పెద్దలు అందరు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలకి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అతిధుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు అపర్ణ, చక్రవర్తి, ఆనంద్, డాక్టర్ హారిక, చంద్రశేఖర్, హరికృష్ణ, కళ్యాణ్, సంధ్య, సంతోష్ కుమార్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జనసేనాని జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం గోమతినగర్ నందు భారీ మెడికల్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం జనసేన నాయకులు శ్యామ్ ఆధ్వర్యంలో జనసేన మద్దతు దారులతో ఆర్గాన్ డొనేషన్ ప్లెడ్జ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి మెడికల్ క్యాంపు ప్రారంభించారు. నెల్లూరులోని డాక్టర్ వెంకటకృష్ణ-చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రామానాయుడు-కీళ్లు ఎముకల నిపుణులు డాక్టర్ రేష్మ-గర్భకోస వ్యాధి నిపుణురాలు డాక్టర్ శ్రీనివాస రెడ్డి- షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ముని లక్ష్మి-జనరల్ వైద్య నిపుణురాలు డాక్టర్ సత్యనాథ్-దంత వైద్య నిపుణులు డాక్టర్ కిరణ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్-కంటి వైద్య నిపుణులు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో అనేక మంది పేదలు పాల్గొని వైద్య చికిత్సతోపాటు మందులు ఉచితంగా పొందారు.

# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి : సీఐ



**కావలి, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి సందర్భంగా జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు కావలి రెండో పట్టణ సీఐ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న వారు వినాయక విగ్రహం పెట్టాలన్న ప్రభుత్వం వారు సూచించిన ప్రకారం ఆన్‌లైన్‌లో పర్మిషన్ కోసం అప్లై చేసుకోవాలని, అలాగే ప్రతి ఒక్కరు కూడా నియమ నిబంధనలు పాటించాలని మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయకూడదని కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలని అలాగే డీజేకి అనుమతు లేదు. రాత్రి 10 దాటిన తర్వాత మైకులు ఆఫ్ చేయాలని వీలైనంతవరకు సీసీ కెమెరాలు బిగించుకోవడం అలాగే ఫైర్ సేఫ్టీ కూడా తప్పకుండా పాటించాలని వారు తెలిపారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ప్రతి ఒక్కరు కూడా నియమ నిబంధనలు పాటించాలని, కావలి రెండో పట్టణ సీఐ తెలిపారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం : ఎస్పీ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ తెలిపారు. సోమవారం పోలీస్ కవాతు మైదానంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) ఆయన పాల్గొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 155 ఫిర్యాదులు వచ్చాయి. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదులు ఇలా..

▶▶ వేదాయపాలెం పరిధికి చెందిన మహిళను, సంగంలో టీచర్ అయిన బాల్య స్నేహితుడు శ్రీనివాసులు అనే వ్యక్తి లోన్ ఇప్పిస్తానని చెక్కులు, ప్రామిసారి నోట్స్ తీసుకొని, లోన్ ఇప్పించకుండా, అసభ్యకర మైన మెసేజ్‌లు పెడుతూ, చెడుగా ప్రచారం చేస్తూ, తప్పుడు కేసులు పెడతానని బెదిరిస్తూ, తనకు నచ్చినట్లు చేయాలని వేధిస్తున్న శ్రీనివాసులుపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేయగా, వెంటనే చర్యలు తీసుకోవాలని వేదాయపాలెం సీఐని ఆదేశించారు.

▶▶ కొడవలూరు, టీపి గూడూరుకు చెందిన మహిళలు ఇంటి నుండి వెళ్లిపోయారని, ఆచూకీ కనుగొని తెలియజేయాలని కోరగా, వెంటనే సాంకేతికత, అన్ని విధాలుగా శోధించి, ఛేధించి తల్లిదండ్రులకు అప్పగించాలని, చిన్నబజార్ పరిధికి చెందిన శివ కుమార్ అనే వ్యక్తి నుండి 3.50 లక్షల నగదు తీసుకొని, ప్రభుత్వ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని, పొదలకూరు రోడ్‌లోని ప్రవీణ్ కుమార్, విజయవాడకు చెందిన మహేంద్రలు నమ్మించి మోసం చేసారని ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని, బుచ్చి పరిధికి చెందిన మహిళకు సౌదీ వెళ్ళడానికి వీసా ఇప్పిస్తామని నమ్మించి వెంకట శేషారెడ్డి, భార్య రమాదేవి మోసం చేసారని, నగదు తిరిగి ఇవ్వట్లేదని, న్యాయం చేయాలని, ఇందుకూరుపేట పరిధికి చెందిన వ్యక్తికి, కుటుంబ సభ్యులకు అనామకులు చెడుగా ఉత్తరాలను పంపించి మానసికంగా వేధిస్తున్నారని కోరగా, వెంటనే విచారించి న్యాయం చేయాలని ఆదేశించారు.

▶▶ అదేవిధంగా నవాబ్ పేట పరిధికి చెందిన మహిళను, కావలి రూరల్ పరిధికి చెందిన మరో మహిళను తన భర్త, అత్తమామలు అధికకట్నం కోసం వేధిస్తూ బెదిరిస్తున్నారని, ఇంట్లో నుండి తరిమివేశారని, కౌన్సెలింగ్ ద్వారా నాకు, నా బిడ్డలకు న్యాయం చేయాలని విన్నవించగా, వెంటనే న్యాయం చేయాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, రూరల్ డీఎస్పీ జి.శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఫిర్యాదుల సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణపట్నం రోడ్డు మార్గానికి మోక్షం



- టీడీపీ నేత రాగాల ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్ పనులు
- పంచాయతీలో జనరల్ ఫండ్స్ ఉన్నా.. సొంత నిధులు ఖర్చు
- హర్షం వ్యక్తం చేస్తున్న కృష్ణపట్నం గ్రామస్తులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎట్టకేలకు కృష్ణపట్నం రోడ్డు మార్గానికి మోక్షం లభించింది. పారిశ్రామిక ప్రాంతమైన కృష్ణపట్నం రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగివున్న కర్ర తుమ్మ చెట్ల వల్ల రోడ్డు మార్గం కనిపించకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా ఈ చెట్లు తొలగించే కార్యక్రమాన్ని అధికార పార్టీ నాయకులు, మండల తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ శ్రీకారం చుట్టారు. సోమవారం ఆయన దగ్గరుండి గోపాలపురం సెంటర్ వద్ద నుండి కృష్ణపట్నం వరకు రోడ్డుకు రెండు వైపులా ఉన్న కర్ర తుమ్మ చెట్లను జెసిబి ద్వారా తొలగించే పనులు చేయించారు. అనేక మలుపుల వద్ద ప్రమాదాలు ఎక్కడ జరుగుతాయో అనే భయాందోళనలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా రాగాల స్పందించి ఈ పనులు చేయించారు. రాత్రి వేళ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వాహన చోదకులు ఈ రోడ్డు మార్గంలో వచ్చేవారు. ప్రస్తుతం జంగిల్ క్లియరెన్స్ పనులు వల్ల రోడ్డు నిర్మాణుష్యంగా కనబడుతుంది. స్థానికులు, పరిశ్రమల యాజమాన్యాలు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు, పరిశ్రమల కార్మికులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం తప్పింది నాయన అంటూ రాగాలకు జనం కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీలో జనరల్ ఫండ్స్ ఉన్నా.. సొంత నిధులు ఖర్చు

కృష్ణపట్నం గ్రామపంచాయతీలో జనరల్ ఫండ్స్ సుమారు 7 లక్షల మేరకు ఉన్నట్లు సమాచారం గా ఉంది. సామాజిక సేవా కార్యక్రమాలకు ఈ నిధులు అధికారులు ఖర్చు పెట్టాలి. ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేసేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకపోయినప్పటికీ ఇక్కడ మాత్రం అధికారులు ఈ పనులు చేయలేకపో యారు. పంచాయతీల పుష్కలంగా నిధులు ఉన్నప్పటికీ గ్రామం సంక్షేమం కోసం ప్రజల ప్రాణ రక్షణకు అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ ప్రస్తుతం సొంత నిధులు ఖర్చు పెట్టడం జరిగింది. సొంత ఖర్చులు పెట్టి ప్రస్తుతానికి రోడ్డు ఇరువైపుల ఉన్న చెట్లు తొలగించారు. అధికారులు ఇప్పటికైనా గ్రామం కోసం ఉపయోగపడే నాయకులకు సహకరించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అంటున్నారు.

# వైయస్సార్‌కు ఘన నివాళులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను సోమవారం ఉదయగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సందర్భంగా జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు మాట్లాడుతూ.. వైయస్సార్ మరణించి నేటికి 15 సంవత్సరాలు గడిచిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే తనయుడు జగన్మోహన్‌రెడ్డి సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ప్రజలకు సుపరిపాలన అందించాలన్నారు. పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ జీ.ఓబురెడ్డి, సర్పంచ్ గౌస్మహిద్దీన్, ఎంపీటీసీ జీ.తిరుపతి. నాయకులు అక్కి భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ముర్తుజా, ఎస్థానీ, అక్కులరెడ్డి, ఎంఏ రియాజ్, ఎంఏ సలీం, లక్కినేని అశోక్ కుమార్, సామ్రాట్, టింకర్ బాబు, పెంచలయ్య, గొల్లపల్లి తిరుపతి, నల్లిపోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

# బట్టేపాడులో శ్రీకృష్ణ భగవానుని గ్రామోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ఆశీస్సులతో బట్టే పాడు గ్రామంలో సోమవారం శ్రీకృష్ణ భగవానుని గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా అన్న ప్రసాదం కోలాటములతో ఉత్సహంగా జరుపుకున్నారు. ఈ గ్రామత్సవ లక్ష్యం సర్వ మానవాళికి దేవుడు ఒక్కడే అందరి గమ్యం మోక్షం దానికి మరొక పేరే పరమ పదం పరంధామం దానిని చేరడానికి సాకార భగవంతునిగా ద్వాపరయోగం చివరిలో శ్రీకృష్ణ భగవానుడు పరమ పవిత్ర పరిశుద్ధ భగవద్గీత ద్వారా చేసినారన్నారు. శ్రీకృష్ణ భగవానుని నిజ భావాన్ని ప్రజలకు తెలియజేయాలనేదే ముఖ్య ఉద్దేశమన్నారు.శ్రీ శ్రీ శ్రీఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా విపులముగా త్రైత సిద్ధాంత భగవద్గీత ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికంగా పాల్గొన్నారు. కోలాటాలు, భజనలు, భాజా భజన్త్రీలు, మేళతాళాలతో కార్యక్రమం కోలాహలంగా జరిగింది.

# మున్సిపాలిటీ కమిషనర్‌గా గంగా ప్రసాద్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా సి.గంగా ప్రసాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న గంగా ప్రసాద్ బదిలీల్లో భాగంగా ఆత్మకూరు మున్సిపాలిటీకి కమిషనర్‌గా నియమించబడ్డారు. ఇక్కడ పనిచేస్తూ ఉన్న షేక్ ఫజల్లుల్లా ను ప్రధాన కార్యాలయంకు రిపోర్ట్ చేసుకోమని ఉత్తర్వులు ఇచ్చారు.

# ద్విచక్ర వాహనంపై దూసుకెళ్లిన కంటైనర్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం రుద్రకోట హైవేలో సోమవారం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వారిపై డెలివరీ కంపెనీకి చెందిన కంటైనర్ దూసుకెల్లడంతో కంటైనర్‌లో పొగలు రావడంతో ద్విచక్ర వాహనం కాలి బూడిదైంది మంటల్లో కంటైనర్ చిక్కుకోవడంతో ఫైర్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయగా మంటలు ఆర్పుటకు ఫైర్ ఇంజన్ రావడం జరిగింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తులకు తీవ్ర గాయాలు కావడంతో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.